తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 154
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
గురువారం, 28-12-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889
JB TV జయభేరి




2 లో

# ఆరు గ్యారంటీల అడుగులు

ఆరు గ్యారంటీలను హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిని అమలు చేయడానికి మొదటి అడుగు వేస్తున్నది. ఈ నెల 28 నుంచి ఎనిమిది రోజుల పాటు జరిగే గ్రామ సభల్లో అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నది. జనవరి 6వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాలూ కవర్ అయ్యేలా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజా పాలన ప్రోగ్రామ్ గురించి వివరించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసిన తర్వాత ఆరు గ్యారంటీల్లో దేని కింద అర్హత లభిస్తుందో అధికారులు తేల్చనున్నారు. యువ వికాసం మినహా మిగిలిన గ్యారంటీలకు అర్హత ఉన్నవారిని గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్ వేర్ను వినియోగిస్తున్నది.ప్రభుత్వం ప్రస్తుతం ఇవ్వాలనుకుంటున్న ఐదు గ్యారంటీలకు ఒకే అప్లికేషన్ను తీసుకోనున్నది. దరఖాస్తుదారుల వివరాలను అందులో భర్తీ చేస్తున్నందున వాటిని ప్రామాణికంగా తీసుకుని ఇందులో ఏ గ్యారంటీ స్కీమ్ కింద అర్హత లభిస్తుందో అధికారులు వాటిని పరిశీలించిన తర్వాత ఖరారు చేయనున్నారు. ప్రతీ గ్యారంటీకి నిర్దిష్టమైన మార్గదర్శకాలను ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో ఖరారు చేయనున్నది. అవి వచ్చిన తర్వాత వాటికి అనుగుణంగా దరఖాస్తుల విశ్లేషణ, పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక ఫైనల్ కానున్నది.ప్రస్తుతం ఈ ఐదు గ్యారంటీలకు వైట్ రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. దరఖాస్తుల్లో దీనితో పాటు ఆధార్ కార్డు వివరాలను కూడా పొందపర్చాల్సి ఉంటుంది. వీటన్నింటినీ కంప్యూటరైజ్ చేసిన తర్వాత పరిశీలన సమయంలో ఏ గ్యారంటీ కింద ఏ దరఖాస్తుదారు ఫిట్ అవుతారో క్లారిటీ రానున్నది. వైట్ రేషన్ కార్డు నెంబర్ను విధిగా దరఖాస్తు ఫారంలో భర్తీ చేయాల్సి ఉంటుంది.

# టార్గెట్ 10.. కమలం పక్కా ప్లాన్



**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 27:**

కొడితే దిమ్మతిరిగిపోవాలంతే.. అంటోంది కమలం పార్టీ. మొన్నటి అసెంబ్లీ ఫలితాలు ఇచ్చిన బూస్టప్తో.. భారీగా పార్లమెంట్ సీట్లు కొల్లగొట్టేలా వ్యూహాలు రచిస్తోంది కాషాయదళం. తెలంగాణలో పది అసెంబ్లీ సీట్లు గెలవడమే టార్గెట్గా బీజేపీ వ్యూహాలు రచిస్తోందట. దీనిపై రోడ్ మ్యాప్ ఇచ్చేందుకే బీజేపీ కా షహెన్ షా... అమిత్ షా హైదరాబాద్లో అడుగుపెట్టబోతున్నారు. ఈ గురువారం జరగబోయే సమావేశంలో అసెంబ్లీ ఎన్నికలపై రివ్యూ చేయడమే కాకుండా లోక్సభ ఎన్నికల్లో పార్టీ సన్నద్ధతపై శ్రేణులకు దిశానిర్దేశం చేయబోతున్నారట. ఇంతకీ అమిత్ షా రచించబోయే ఆ రాజకీయ తంత్రమేంటి? తెలంగాణ లోక్సభ బరిలో దిగబోయే ఆ 17మంది నేతలెవరు.? అన్నదీ హాట్ టాపిక్గా మారింది.ఇలా అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాయో లేదో.. అలా పార్లమెంట్ ఎన్నికలపై ఫోకస్ పెట్టింది కమలం పార్టీ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో టార్గెట్ రీచ్ అవకపోయనా, ఫలితాలపై బీజేపీ అగ్రనాయకత్వం కొంత సంతృప్తిగానే ఉందట. 2018 ఎన్నికలతో పోలిస్తే, సీట్లు, ఓట్లు భారీగా పెరగడం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచింది. దీంతో అసెంబ్లీ ఎన్నికలకు రెట్టించిన ఉత్సాహంతో పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు తెలంగాణ కాషాయ నేతలు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచింది కేవలం ఒకే ఒక అసెంబ్లీ స్థానం. కానీ ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఏకంగా నాలుగు ఎంపీ స్థానాల్లో జెండా ఎగరేసింది. ఇప్పుడు ఏకంగా 8 ఎమ్మెల్యే సీట్లు గెలవడం, 19 నియోజకవర్గాల్లో సెకండ్ ప్లేస్ రావడంతో, పార్లమెంట్ ఎన్నికలపై ప్రత్యేక ఫోకస్ పెట్టింది కమలం పార్టీ. ఎంపీ ఎన్నికల్లో తెలంగాణలో డబుల్ డిజిట్ సాధించడమే లక్ష్యంగా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తోంది.ఈ ఎన్నికలకు రోడ్ మ్యాప్ ఇచ్చేందుకు హైదరాబాద్ బాట పట్టారు బీజేపీ అగ్రనేత అమిత్ షా. డిసెంబర్ 28న తెలంగాణలో అమిత్ షా పర్యటన ఖరారైంది. కొంగర కలాన్లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఫుల్ డే సన్నాహక సమావేశాలు జరగున్నాయి. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయి నేతలతో పాటు మొత్తం 12 వందల మంది ఈ మీటింగ్లో పాల్గొంటారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను గెలుచుకునేలా పార్టీ కేడర్కు దిశానిర్దేశం చేయడమే అమిత్ షా టూర్ టార్గెట్. పార్టీ ఫుల్ స్వింగ్లో ఉన్న నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో క్యాష్ చేసుకునే వ్యూహాలు రచిస్తున్నారు అమిత్ షా.అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లను సాధించడంతో పాటు, 19 చోట్ల రెండో స్థానంలో నిలిచింది బీజేపీ. ఇక ఓటింగ్ శాతం కూడా భారీగా పెరిగింది. గత ఎన్నికల్లో 7 శాతం ఉన్న ఓటింగ్, ఈసారి 14 శాతం ఓటు బ్యాంక్ను సొంతం చేసుకోగలిగింది. దీంతో పార్టీ కేడర్లో ఎప్పుడూ లేని ఉత్సాహం కనిపిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ ఎంపీ టికెట్కి భారీగా డిమాండ్ ఏర్పడింది. ఒక్కో సీటు కోసం మూడు నుంచి ఐదుగురు నేతలు పోటీ పడుతున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో పాత నేతలు, సీనియర్ లీడర్లు ఓడిపోయారు. రాజాసింగ్ మినహా గెలిచిన వారంతా కొత్తవారే. దీంతో ఎంపీ సీట్లను సైతం కొత్త వారికే ఇవ్వాలనే ప్రతిపాదనను హైకమాండ్ పరిశీలిస్తోంది. సీనియర్ నేతలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయం బాపూరావు ఓడిపోవడంపై అధిష్ఠానం లోతుగా విశ్లేషిస్తోంది. నలుగురు సిట్టింగ్ ఎంపీల్లో ఒకరిద్దరిని పక్కనబెట్టడం, లేదంటే

మిగతా 3 లో

# సంక్రాంతి తర్వాత జోడోయాత్ర 2



**జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 27**

వచ్చే ఏడాది జనవరి 14 నుంచి రాహుల్ గాంధీ రెండో దశ జోడో యాత్ర ప్రారంభించనున్నారు. ఈ సారి ఈ యాత్రకు "భారత్ న్యాయ్ యాత్ర" అనే పేరు పెట్టారు. మణిపూర్ నుంచి ముంబయి వరకూ రాహుల్ పాదయాత్ర చేయనున్నారు. మొత్తం 14 రాష్ట్రాల్లో ఈ యాత్ర కొనసాగనుంది. మార్చి 20న యాత్ర ముగియనుంది. 6,200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. భారత్ జోడో యాత్రలో ఎదురైన అనుభవాలతో రెండోసారి రాహుల్ గాంధీ పాదయాత్రను ప్రారంభించనున్నారు. ఈ సారి యువత, మహిళలతో పాటు అన్ని వర్గాలతోనూ ఆయన మాట్లాడతారు. మొత్తం 6,200 కిలోమీటర్ల మేర ఈ యాత్ర కొనసాగనుంది. మణిపూర్, నాగాలాండ్, అసోం, మేఘాలయా, పశ్చిమ బెంగాల్, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్గఢ్, యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా యాత్ర సాగుతుంది. చివరకు మహారాష్ట్రలో ముగుస్తుంది. ఈ సారి కాలినడకనే కాకుండా బస్లో యాత్ర కొనసాగుతుంది." గతేడాది సెప్టెంబర్ 7వ తేదీన ఫస్ట్ ఫేజ్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి మొదలైంది. దాదాపు 12 రాష్ట్రాల మీదుగా 4 వేల కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర కశ్మీర్లో ముగిసింది. దాదాపు 136 రోజుల పాటు రాహుల్ గాంధీ ఈ యాత్ర చేశారు. అయితే...ఫస్ట్ ఫేజ్లో పూర్తిగా పాదయాత్ర చేశారు రాహుల్ గాంధీ. ఈ సారి మాత్రం హైబ్రిడ్ మోడ్లో సాగనుంది. అంటే... కొంత దూరం వరకూ నడక ద్వారా ఆ తరవాత వాహనాల్లో యాత్ర చేయనున్నారు.ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ డీలా పడింది. ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ ఫలితాలతో కాంగ్రెస్ మరోసారి ఆత్మపరిశీలనలో పడింది. లోక్సభ ఎన్నికల్లో కచ్చితంగా పుంజుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ రెండోసారి జోడో యాత్ర నిర్వహించనున్నారు.



# ఉప్పల్.. తిప్పల్.. తీరేదెన్నడూ...

## నత్తనడకన పనులు..

**జయభేరి, ఉప్పల్ : డిసెంబర్ 27:**

ఉప్పల్ ఫ్లై ఓవర్ నిర్మాణ సంస్థ చేసిన తప్పిదాలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దుమ్ము, గుంతలతో నిండిన రోడ్లు, తవ్విన రహదారులతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.రెండేళ్లలో పూర్తి కావాల్సిన ఈ ఫ్లైఓవర్ పనులు ...ఐదేళ్లుగా నత్తనడకన నడుస్తున్నందున నగరం నుంచి వరంగల్ కు వెళ్లే వాహనాదారులు ఉప్పల్ నుంచి నారపల్లి వెళ్లే దారిలో నరకయాతన అనుభవిస్తున్నారు.ఆరున్నర కిలోమీటర్ల దూరానికి గంటకు పైగా ప్రయాణించాల్సి వస్తుందని వాపోతున్నారు.

ఉప్పల్ నుంచి నారపల్లి వరకు 6.2 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ ను జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ (ఎన్ హెచ్ ఏ ఐ) 2018లో చేపట్టింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పనులు ప్రారంభించారు.పీవీఎన్ ఆర్ ఎక్స్ ప్రెస్ తర్వాత రాష్ట్రంలో రెండవ పొడవైన ఫ్లై ఓవర్ గా ఉప్పల్ ఫ్లై ఓవర్ నిలిచింది. కాగా మాజీ పార్లమెంట్ సభ్యులు టి.సుబ్బిరామిరెడ్డికి సంబంధించిన గాయత్రి ప్రాజెక్ట్స్ కంపెనీ రూ.626.76 కోట్లకు ఫ్లై ఓవర్ నిర్మాణ టెండర్ దక్కించుకుంది. 18 నెలల్లో అనగా 2020 వరకు పనులను పూర్తి చేయాల్సి ఉంది. మొత్తం 148 పిల్లర్లపై 45 మీటర్ల వెడల్పుతో ఆరు లైన్లలో ఫ్లై ఓవర్ నిర్మించాల్సి ఉంది. ఎలివేటెడ్ కారిడార్ కు ఇరువైపులా 150 అడుగుల విస్తీర్ణంలో సర్వీసు రోడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా రాకపోకలు సాగించేందుకు, సర్వీస్ రోడ్లను విస్తరించడం ద్వారా ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని భావించారు. 2020 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.గత ఐదేళ్లలో ఫిల్లర్లు మాత్రమే పూర్తి చేశారు. ప్రీకాస్ట్ పద్ధతిలో పిల్లర్లపై స్లాబ్ ఏర్పాటు పనులు నెమ్మదిగా సాగుతున్నాయి. కాగా, ఫిల్లర్ల ఏర్పాటు

మిగతా 2 లో

# మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకును తప్పించిందెవరు..?

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 27:**

ప్రజాభవన్ దగ్గర కారు బీభత్సం.. వేగంగా దూసుకొచ్చిన కారు ప్రజాభవన్ ఎదుట ట్రాఫిక్ బారికేడ్లను ఢీకొట్టింది. ఈ ఘటనలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సొహైల్ కారు డ్రైవ్ చేసినట్లు పోలీసులు గుర్తించారు. అయితే, ఉద్దేశపూర్వకంగా కేసును తప్పుదోవ పట్టిస్తూ మరో వ్యక్తిని ఇరికించారన్నారు వెస్ట్జోన్ డీసీపీ విజయకుమార్.కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది ఎవరు? అందుకు సహకరించింది ఎవరెవరు? ఈ పాయింట్ కేంద్రంగా కొత్త ట్విస్టులు క్యూ కట్టాయి. యాక్సిడెంట్ తరువాత సోహైల్ను పంజాగుట్ట ఠానాకు తరలించారు కానిస్టేబుల్స్. ఆ క్రమంలో మాజీ ఎమ్మెల్యే షకీల్ అనుచరులు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు ఆ దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఠానాలో ఏ మంత్రాంగం జరిగిందో ఏమో కానీ సోహైల్ బదులు షకీల్ ఇంట్లో పని మనిషిని కేసులో చేర్చారు పోలీసులు. ఈ వ్యవహారం పైన సీఐ, నైట్ డ్యూటీ ఎస్సై, ఇద్దరు కానిస్టేబుల్స్ పాత్రపై దర్యాప్తు చేపట్టారు పోలీస్ అధికారులు. అలాగే సోహైల్ తో రాత్రి కాల్స్ మాట్లాడిన అతని ఫ్రెండ్స్ను కూడా ప్రశ్నించారు.గతంలోనూ బోధన్ ఎమ్మెల్యే షకీల్ పేరుతో స్టిక్కర్ ఉన్న కారు జూబ్లీహిల్స్లో బీభత్సం సృష్టించింది. దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి వైపు నుంచి మహేంద్రా థార్ కారు జూబ్లీహిల్స్ రోడ్ నం.45 వైపు అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘటనలో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రజా భవన్ ఎదురుగా రోడ్డుపై న్యూ ఇయర్ కోసం ఏర్పాటు చేసిన బారికేడ్స్ ఉన్నాయని, వాటిని అతివేగంగా వచ్చి అతను కారుతో ఢీకొన్నాడని వివరించారు. ఆ సమయంలో కారులో ఇద్దరు యువకులతో పాటు ఇద్దరు యువతులు ఉన్నారని చెప్పారు. వీళ్లంతా కాలేజీ స్టూడెంట్స్ అని చెప్పారు. అయితే, ఈ కేసు నమోదు సమయంలో అసలు నిందితుడైన బోధన్ మాజీ ఎమ్మెల్యేను మరొకరి పేరును చేర్చినట్టు ఆరోపణలు వచ్చాయి. పంజాగుట్ట

మిగతా 2 లో




# కమలం.. కారు షికారు..?

**జయభేరి, హైదరాబాద్, డిసెంబర్27:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల హడావుడి ముగిసింది. కాంగ్రెస్ విజేతగా నిలిచింది. బీఆర్ఎస్, బీజేపీలు పరాజితులయ్యాయి. అయితే ఒక్క విజయంతో గెలిచిన వాళ్లు ఐదేళ్లు హాయిగా ఉండే రాజకీయాలు ఇప్పుడు జరగడం లేదు. ఆ రోజుల రాజకీయాలు ఇప్పుడు లేవు. కాంగ్రెస్కు అసుల లేవు. ఎందుకంటే బొటాబొటి మెజార్టీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్కు అసలైన విషమ పరీక్షలు ముందు ఉన్నాయి. అందులో మొదటిది లోక్ సభ ఎన్నికలు . అయితే కాంగ్రెస్కే కాదు బీఆర్ఎస్, బీజేపీకి కూడా ఈ లోక సభ ఎన్నికలు విషమ పరీక్షే. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగినట్లుగా విడివిడిగా పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీకి అడ్వాంటేజ్ ఉంటుంది. కలిసి పోటీ చేస్తే మాత్రం.. సీన్ మారిపోతుంది. లోక్సభ ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరిలో ప్రారంభమయ్యే చాన్స్ ఉండటంతో ఆటోమేటిక్ గా దేశీయ సర్వే సంస్థలు తమ ఫలితాలను వారికోసారి

మిగతా 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఉప్పల్.. తిప్పల్.. తీరేదెన్నడూ...

కోసం ఎక్కడిక్కడ తవ్వి పోయడంతో రోడ్డంతా గుంతల మయంగా మారింది. పనులు ప్రారంభం కాకముందే రోడ్డు పరిస్థితి బాగుండేదని స్థానికులు వాపోతున్నారు.హైదరాబాద్ కు తూర్పు వైపున ఉప్పల్ - వరంగల్ మార్గం చాలా కీలకం. యాదాద్రి, వరంగల్ వైపు నుంచి వచ్చే, వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ఈ రూట్లోనే ప్రయాణించాలి. రోజూ 30 నుంచి 40 వేల వాహనాలు ఈ మార్గంలో ప్రయాణాలు సాగిస్తాయి. ఇంత కీలకమైన ఈ రూట్లో ట్రాఫిక్ లేకుండా చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులు మరింత ట్రాఫిక్ చిక్కులు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా ఉప్పల్ క్రాస్ రోడ్డు, నల్ల చెరువు కట్ట, కట్ట మైసమ్మ టెంపుల్ ప్రాంతాల్లో సమస్య ఎక్కువగా ఉంటుంది. ఉప్పల్ నుంచి బోడుప్పల్ కు 2 నుంచి 3 నిమిషాల్లో చేరాల్సి ఉండగా.. ప్రస్తుతం 15 నుంచి 20 నిమిషాలు పడుతుంది. పనుల కారణంగా మేడిపల్లి రింగ్ రోడ్డు ప్రాంతంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మాజీ మంత్రి మల్లారెడ్డి, ఫీర్జాదిగూడ మేయర్ వెంకట్ రెడ్డి లు సచివాలయంలో నాటి సీఎం కేసీఆర్ను కలిశారు. ఉప్పల్ నారపల్లి రోడ్డు పరిస్థితిని వివరిస్తూ సీఎంకు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన సీఎం కేసీఆర్ ఉప్పల్ నుంచి నారపల్లి సీపీఆర్ఐ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులతో నిమిత్తం లేకుండా బీటీ రోడ్డు వేయాలని అప్పటి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని ఆదేశించారు. రోడ్డు వేయాలన్న మాజీ సీఎం ఆదేశాలు కూడా అమలుకు నోచుకోక పోయినందున స్థానికులు గుంతల రోడ్డు తో నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు.ఫ్లై ఓవర్ నిర్మాణ సంస్థ దివాలా తీసింది. బ్యాంకుల నుంచి రూ.6 వేల కోట్ల రుణం తీసుకొని చెల్లించడంలో జాప్యం చేస్తుంది. దివాలా పిటిషన్ దాఖలు చేసింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిన నిర్మాణ సంస్థ ఫ్లైఓవర్ ను పూర్తి చేస్తుందంటే నమ్మేలా లేదు. గత రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమని ఆరోపించింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం స్థల సేకరణ, ఇతర మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర సర్కార్ సహకరించడం లేదంటుంది. నేను సమాచార హక్కు చట్టం ద్వారా సేకరించిన సమాచారాన్ని బట్టి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు ఇప్పటి వరకు 42.50 శాతం పూర్తి అయ్యాయి. మిగతా పనులు ఆగస్టు , 2024 వరకు పూర్తి చేస్తామని చెబుతున్నారు. అయితే ఈ 8 నెలల్లో పనులు పూర్తి అయ్యేలా కనిపించడం లేదు.

## కమలం.. కారు షికారు..?

ప్రకటించడం ప్రారంభించాయి. ఈ సర్వేల్లో నిజాయితీ ఎంత అనేది పక్కన పెడితే కొంత విశ్వసనీయత సంపాదించుకున్న సంస్థల్లో సీఓటర్ ఒకటి. తాజాగా ఈ సంస్థ ఓ సర్వేను ప్రకటించింది. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీజేపీకి మూడు లోపు, బీఆర్ఎస్కు నాలుగైదు సీట్లు వస్తాయని కాంగ్రెస్కు పది ప్లస్ వస్తాయని సీఓటర్ సంస్థ వెల్లడించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలనే తీసుకుని విశ్లేషణ చేస్తే ఇదే రిజల్ట్ వస్తుంది. ఇందులో పెద్ద విషయం ఏమీ లేదు కానీ.. ఇక్కడ అసలు ట్విస్ట్ ఉంది. అదేమిటంటే.. బీఆర్ఎస్, బీజేపీకి కలిసి పోటీ చేస్తే పద్నాలుగు సీట్లు వచ్చేలా స్వీప్ చేస్తారని సీఓటర్ సంస్థ చీఫ్ స్పష్టం చేశారు. ఇప్పుడీ విషయం హాట్ టాపిక్ అవుతోంది. లోక్ సభ ఎన్నికల విషయంలో బీజేపీ చిన్న నిర్లక్ష్యానికి కూడా చాన్సివ్వడం లేదు. బీఆర్ఎస్ ఉద్దేశంతో.. బీజేపీతో పొత్తు పెట్టుకుంటామన్న సందేశం కాకపోయినా.. తాము ఇండియా కూటమివైపు వెళ్లడం లేదనే సందేశం పంపడం కావొచ్చని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ బీజేపీతో కలిసేందుకు ప్రయత్నించారని స్వయంగా ప్రధాని మోదీనే చెప్పారు. పార్టీని కాపాడుకోవాలంటే... బీజేపీకి సన్నిహితం కాక తప్పదన్న భావన కేసీఆర్ గతంలోనే వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారం పోయింది. ఇప్పుడు బీజేపీ హైకమాండ్ నుంచి ప్రతిపాదన వస్తే.. ఖచ్చితంగా పొత్తు పెట్టుకోక తప్పదన్న అంచనాలు ఉన్నాయి. బీజేపీ ఆలోచన ఎలా ఉందో తెలియదు. ఇప్పుడు బీఆర్ఎస్కు పోటీగా రెండు జాతీయ పార్టీలు ఉన్నాయి. ఒకటి రాష్ట్రంలో అధికారంలో ఉంది. మరొకటి కేంద్రంలో అధికారంలో ఉంది. ఈ రెండు పార్టీలను కేసీఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ గత అనుభవాల కారణంగా ఖచ్చితంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఆకర్షిస్తుంది. ఇక బీజేపీ గురించి చెప్పాల్సిన పని లేదు. ఎంత బలమైన పార్టీ అయినా రెండు జాతీయ పార్టీలతో పోరాడటం అంటే.. కేసీఆర్ కు..బీఆర్ఎస్కు అంత తేలిక కాదు. ఎందుకంటే పదేళ్ల పాటు అధికారంలో ఉండటం వల్ల అనేక రకాల ఆరోపణల లగేజీ మోసుకు తిరగాల్సి వస్తోంది. సీఎంగా ఉండటం వల్ల.. ఢిల్లీలిక్కర్ స్కాంలో కవిత అరెస్టు కాకుండా తప్పించగలిగారని చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు పవర్ పోయింది. ఇప్పుడు నిస్సహాయంగా చూస్తూ ఉండాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వం చేసే విచారణల వల్ల మరింత టెన్షన్ ఎదుర్కోవాలి. అందుకే ఇప్పుడు ఏదో ఓ జాతీయ పార్టీతో కేసీఆర్ అవగాహనకు రావాల్సి ఉంటుంది. నిన్నామొన్నటిదాకా జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ కు రెండు చాయిస్ లు ఉన్నాయి. రెండు పార్టీల్లో దేనితోనైనా కలిసే అవకాశం ఉంది. కానీ ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం వల్ల ఆ పార్టీతో కలిసే అవకాశం ఉండదు. అలా కలిస్తే నేరుగా బీజేపీ నోట్లో చిక్కినట్లే. ఇక మిగిలింది బీజేపీతో కలవడమే . అలా కలిస్తే పార్టీని కాపాడుకోగలరా అంటే.. తాత్కాలికంగా అన్న సమాధానం వస్తుంది. బీజేపీతో పొత్తు పెట్టుకున్న మరు క్షణం బీఆర్ఎస్ సైజ్ తగ్గిపోతుంది. బీఆర్ఎస్ బలహీనపడిపోతుంది. మెల్లగా ఆ పార్టీ ప్రాధాన్యాన్ని కోల్పోతుంది. ఓ రకంగా బీజేపీనే మొత్తం లాగేస్తూ పోతుంది. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ ను బీజేపీ నిర్వీర్యం చేసినా ఆశ్చర్యం లేదు. ఎలా చూసినా.. బీఆర్ఎస్కు అత్యంత కఠినమైన పరిస్థితులు ఉన్నాయని అనుకోవచ్చు. ఇప్పుడు రెండే ఆప్షన్లు ఉన్నాయని అందులో ఒకటి ఒంటరిగా రెండు జాతీయ పార్టీలతో ఫైట్ చేయడం.. రెండోది.. బీజేపీతో కలవడం. రెండు ఆప్షన్లు కూడా రెండు వైపులా పదునున్న కత్తిలాంటివే. కేసీఆర్కు ఇది అత్యంత గడ్డు పరిస్థితి. బీజేపీ పొత్తు పెట్టుకోవాలని హుకుం జారీ చేస్తే తిరస్కరించలేని నిస్సహాయ స్థితిలో ఇప్పుడు బీఆర్ఎస్ ఉంది. అయితే బీఆర్ఎస్ ను కాపాడుకోనడానికి కేసీఆర్ కు ఇక్కడ ఓ ఆప్షన్ ఉంది. తెలంగాణ ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుని పోటీ చేసిన తర్వాత ప్రభుత్వాన్ని మార్చేందుకు సహకరించాలని.. తెలంగాణలోనూ బీఆర్ఎస్, బీజేపీ కూటమి ఏర్పాటుకు సహకరించాలని కోరే అవకాశం ఉంది. ఈ ఒప్పందంతో కేసీఆర్ పొత్తు పెట్టుకుంటే.. పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో ఏకపక్ష విజయం సాధిస్తే కాంగ్రెస్ ను ఇబ్బంది పెట్టవచ్చు. అయితే బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఎలాంటి సంప్రదింపులు జరుగుతున్నాయో స్పష్టత లేదు. రాజకీయాలు డైనమిక్గా మారిపోతున్నాయి. ఎప్పుడు ఏదైనా జరగవచ్చని అనుకోవచ్చు.

## రెడ్డి సంఘం చెంగిచెర్ల నూతన కమిటీ శుభాకాంక్షలు



✍ జయభేరి, మేడిపల్లి :

ఆదివారం రోజున అనగా 24వ తేదీన ఎంఎల్ఆర్ కాలనీ కమిటీ హాల్ లో జరిగినటువంటి సర్వసభ్య సమావేశంలో 'రెడ్డి సంఘం చెంగిచెర్ల' 36 కాలనీలకు గాను నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ మొదలైన విషయం మీ అందరికీ తెలిసిందే... ఆరోజున నలుగురు సభ్యులు అధ్యక్షునికి పోటీలో ఉంటే... రెండు రోజుల సమయం కల్పించడంతో ఆ నలుగురింట్లో నుండి ముగ్గురు విరమించుకోవడంతో అధ్యక్షుని పదవి కూడా ఏకగ్రీవం జరిగింది.. నూతన అధ్యక్షుడిగా కేతిరెడ్డి శశిధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రేగూరి రాజేశ్వర్ రెడ్డి, కోశాధికారి గచ్చి మాలే సురేఖ వెంకట్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎన్నికల కమిటీ పరిశీలకులు రామ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి తెలియజేసినారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరితోటి సమానంగా కలుసుకుంటూ రెడ్డి సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ నూతన కమిటీ ఏకగ్రీవం కావడం కోసం సహకరించినటువంటి సభ్యులందరికీ సంఘం తరఫున ధన్యవాదాలు...

# ఆరు గ్యారంటీల అడుగులు

✍ జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 27





ఆరు గ్యారంటీలను హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిని అమలు చేయడానికి మొదటి అడుగు వేస్తున్నది. ఈ నెల 28 నుంచి ఎనిమిది రోజుల పాటు జరిగే గ్రామ సభల్లో అర్హులైన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నది. జనవరి 6వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాలూ కవర్ అయ్యేలా కలెక్టర్లు, ఎస్పీలతో ముఖ్యమంత్రి సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజా పాలన ప్రోగ్రామ్ గురించి వివరించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్క్రూటినీ చేసిన తర్వాత ఆరు గ్యారంటీల్లో దేని కింద అర్హత లభిస్తుందో అధికారులు తేల్చనున్నారు. యువ వికాసం మినహా మిగిలిన గ్యారంటీలకు అర్హత ఉన్నవారిని గుర్తించేందుకు ప్రభుత్వం ప్రత్యేక సాఫ్ట్ వేర్ను వినియోగిస్తున్నది. ప్రభుత్వం ప్రస్తుతం ఇవ్వాలనుకుంటున్న ఐదు గ్యారంటీలకు ఒకే అప్లికేషన్ను తీసుకోనున్నది. దరఖాస్తుదారుల వివరాలను అందులో భర్తీ చేస్తున్నందున వాటిని ప్రామాణికంగా తీసుకుని ఇందులో ఏ గ్యారంటీ స్కీమ్ కింద అర్హత లభిస్తుందో అధికారులు వాటిని పరిశీలించిన తర్వాత ఖరారు చేయనున్నారు. ప్రతీ గ్యారంటీకి నిర్దిష్టమైన మార్గదర్శకాలను ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో ఖరారు చేయనున్నది. అవి వచ్చిన తర్వాత వాటికి అనుగుణంగా దరఖాస్తుల విశ్లేషణ, పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక ఫైనల్ కానున్నది.ప్రస్తుతం ఈ ఐదు గ్యారంటీలకు వైట్ రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుంటున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. దరఖాస్తుల్లో దీనితో పాటు ఆధార్ కార్డు వివరాలను కూడా పొందపర్చాల్సి ఉంటుంది. వీటన్నింటినీ కంప్యూటరైజ్ చేసిన తర్వాత పరిశీలన సమయంలో ఏ గ్యారంటీ కింద ఏ దరఖాస్తుదారు ఫిట్ అవుతారో క్లారిటీ రానున్నది. వైట్ రేషన్ కార్డు నెంబర్ను విధిగా దరఖాస్తు ఫారంలో భర్తీ చేయాల్సి ఉంటుంది. ఐదు గ్యారంటీల లబ్ధిదారులకు ఉండాల్సిన అర్హతలను నిర్దిష్టమైన మార్గదర్శకాల రూపంలో ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో వెల్లడించనున్నది. ప్రభుత్వ ఉద్యోగులకు ఇవి వర్తిస్తాయా లేవా అనేది త్వరలో స్పష్టత రానున్నది. దరఖాస్తు చేయడానికి మాత్రం ఆంక్షలు ఉండవు.ప్రభుత్వ పేదలకు మాత్రమే సంక్షేమాన్ని అందించాలని భావిస్తున్నది. అట్టడగున ఉన్నవారికి, చివరి వరుసలోని నిరుపేదలకు ప్రభుత్వం సాయం చేయాలని నొక్కిచెప్పినందున ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చేవారికి గ్యారంటీలను అమలు చేయడంపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన రాలేదు. మార్గదర్శకాల్లో వీటి గురించి ప్రభుత్వం క్లారిటీ ఇవ్వనున్నది.గతంలో వైట్ రేషను కార్డు పొందినా ఇప్పుడు ప్రభుత్వ ఉద్యోగంలో చేరితే గ్యారంటీలు పొందడానికి అర్హత ఉంటుందా?.. అనే సందేహం వెంటాడుతున్నది. ఇలాంటివారు ఇప్పుడు గ్యారంటీలు పొందడానికి ప్రజాపాలన గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోడానికి చిక్కులేమీ లేవు. కానీ వైట్ రేషను కార్డు లేనందున అర్హత లభిస్తుందా లేదా అనేది గైడ్ లైన్స్ రిలీజ్ అయిన తర్వాత స్పష్టం కానున్నది.ప్రస్తుతం ఆసరా పింఛన్, రైతుబంధు తదితర పథకాల ఫలాలు అందుకుంటున్నవారు ప్రజా పాలనలో భాగంగా మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలా అనే సందేహానికి ప్రభుత్వం నుంచి ఇంకా వివరణ రాలేదు. ఆల్రెడీ ప్రభుత్వం దగ్గర ఉన్న గణాంకాల్లో లబ్ధిదారుల వివరాలు ఉన్నందున మరోసారి అప్లై చేసుకోవడంపై పంచాయతీరాజ్ అధికారులు నివృత్తి చేయాల్సి ఉన్నది. ప్రభుత్వం పేర్కొన్న ప్రకారం ఈ నెల 28 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు గ్రామాల్లోకి వచ్చే అధికారులు గ్రామ సభ నిర్వహించే సమయంల ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. గడువు తీరిపోయిన తర్వాత కూడా దరఖాస్తులను తీసుకుంటామని ప్రభుత్వం చెప్పినందున వాటిని ఎవరికి, ఎక్కడ సమర్పించాలనేది కూడా స్పష్టమైన ప్రకటన రూపంలో ప్రభుత్వం తెలియజేయాల్సి ఉన్నది.ప్రతీ దరఖాస్తులో వైట్ రేషను కార్డు, ఆధార్ కార్డు నెంబర్లను పొందుపర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇవి రెండూ లేకపోయినా దరఖాస్తును సమర్పించడానికి ఎలాంటి ఇబ్బందులూ లేవు. ఆధార్ కోసం ఇప్పటికే అప్లై చేసుకుని ఉంటే దాని రిఫరెన్సు నెంబర్ను సైతం పొందుపర్చవచ్చు. ప్రభుత్వం తక్షణం ఇవ్వాలనుకుంటున్న ఐదు గ్యారంటీలకు అర్హత పొందడానికి ఉమ్మడి దరఖాస్తునే ప్రజలకు అందిస్తున్నది. అందులోని వివరాల ఆధారంగా ఏ గ్యారంటీకి అర్హత లభిస్తుందో అధికారులు డిసైడ్ చేస్తారు. ఈ గ్యారంటీల్లో గ్రామీణాభివృద్ధి (పంచాయతీరాజ్), హౌజింగ్, వ్యవసాయం, విద్యుత్, ఆర్టీసీ, పౌర సరఫరాలు తదితర డిపార్టుమెంట్లు ఉన్నందున సాఫ్ట్ వేర్ ద్వారా వీటిని ఆయా విభాగాలకు పంపించడం, అర్హతను డిసైడ్ చేయడం కీలకంగా మారింది.

# కాల్చితే కాలుష్యం.. కలియదున్నితే భూసారం

**వరి కొయ్యలు కాల్చితే వాయు కాలుష్యం**

**భూమిలో తేమ శాతం ఆవిరై పంట దిగుబడి పై ప్రభావం**

**వారికొయ్యలను కాల్చితే నష్టాలు**

✍ జయభేరి, డిసెంబర్ 27 :

వాన కాలం పంట వరికోతలు దాదాపు పూర్తి అయిపోయాయి. రైతులు యాసంగి పంటలు సాగుచేసేందుకు సిద్ధమవుతున్నారు. వాన కాలం పంటను కోసిన తరువాత వెంటనే రైతులు వరి కొయ్యలను తగలబెడుతున్నారు. ఇలా రైతులు వరి కొయ్యలను తగలబెట్టి కాల్చడం వల్ల పొలంలో ఉండే కీటకాలు, వ్యాధికారక సూక్ష్మ జీవులను నశింపచేయవచ్చు అనేది కొందరు రైతుల అభిప్రాయం. కానీ ఇలా వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్నారు. రైతులు, పర్యావరణ కాలుష్యమే కాకుండా భూసారాన్ని వృద్ధి చేసేందుకు ఉపయోగపడే వ్యర్థాలను కూడా నశింపచేస్తున్నారు. అధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించకపోవడంతోనే ఇలా రైతులు వరికోతలు పూర్తయ్యాక వరికొయ్యలను తగలపెడుతున్నారని గ్రామస్తులు అంటున్నారు. రైతులకు అధికారులు సకాలంలో అవగాహన కల్పించి వరికొయ్యలను క్ఫాలడం వల్ల కలిగే నష్టాల గురించి అలాగే వాటిని కాల్చకుండా భూమిలో కలియదున్నితే చేకూరే లాభాల గురించి వివరిస్తే రైతుల్లో ఎంతోకొంత మార్పు వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వరి కొయ్యలను కాల్చితే కలిగే నష్టాలు... ప్రతి రైతు వరి కోతలకు వరికోత యంత్రాలను ఉపయోగిస్తున్నారు. ఈ వరి కోత యంత్రాలు మొక్క మెదలు భాగాన కాకుండా 30 సెంటిమీటర్ల ఎత్తులో కొయ్యడం వల్ల సగం శాతం గడ్డి కొయ్యల రూపంలో పంట అవశేషాలుగా మిగిలిపోతున్నాయి. ఈ విధంగా ఎకరారు 2 టన్నుల వరి కొయ్యలు, మిగిలిన గడ్డి వ్యర్థాలు మిగిలిపోతున్నాయి. మిగిలిపోయిన వీటిని రైతులు తగలబెట్టడం వల్ల పర్యావరణంలో పెను మార్పులు సాంభవిస్తాయి. ఒక టన్ను వ్యర్థాలను మండిస్తే 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్ తో పాటు 1400 కిలోల కార్బన్డై ఆక్సైడ్ గాలిలోకి విడుదల అవుతుంది. అంతే కాకుండా సూక్ష్మదుళి కణాలు, బూడిద గాలిలో కలవడం వాయు కాలుష్యం పెరగడంతో పాటు భూసారం తగ్గిపోతుంది. నేలలో తేమ శాతం ఆవిరైపోవడం వల్ల దీంతో పంట దిగుబడి పై ప్రభావం చూపుతుంది. రైతులు అధిక మోతాదులో ఎరువులు ఉపయోగించాల్సి వస్తుంది.

**కాల్చకుండా కలియదున్నితే అధిక దిగుబడులు**

రైతులు వరికొయ్యలను కాల్చకుండా కలియదున్నితే పంట దిగుబడిని పెంచవచ్చని అంటున్నారు. రైతులు ప్రతి టన్ను వరిగడ్డి పెరగడానికి భూమి నుంచి 6.2 కిలోల నత్రజని 11 కిలోల భాస్వరం, 18.9 కిలోల పొటాష్, కిద్ది మోతాదులో సూక్ష్మపోషకాలను తీసుకుంటుంది. అందువల్ల కొయ్యలను కలియదున్నడం వల్ల ఈ పోషకాలన్నీ తిరిగి నేలలోకి చేరుతాయి. లేదంటే ఈ పంట వ్యర్థాలను ముడి పదార్థాలుగా వాడుకొని రైతులు కంపోస్ట్ పద్ధతి ద్వారా సేంద్రీయ ఎరువులను కూగా తయారు చేసుకోవచ్చు. వరిని కోసిన వెంటనే మిగిలిన తేమను ఉపయోగించుకుని దున్నడం వల్ల వరికొయ్యలు మట్టితో కప్పబడి కుళ్లే ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఇలా చేయడం వల్ల నేలలో పగుళ్లు రావడం, తేమ ఆవిరి కావడం తగ్గడమే కాకుండా వర్షపు నీరు నేలలోకి ఇంకిపోవడం ద్వారా నేలకోతలు అరికట్టవచ్చు. నాట్లు వేయడానికి ముందు దమ్ము చేసేటప్పుడు ఎకరాకు 50 కిలోల సూపర్ పాస్పేట్ వెయ్యడం వల్ల వరికొయ్యలు తొందరగా కుళ్లి సేంద్రీయ పదారులుగా మారుతాయి. దీంతో పంటదిగుబడి కొంత శాతం. పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు. భూజాతిక లక్షణాలు మెరుగుపడి పోషకాల లభ్యత పెరిగి భూమి వేడెక్కడానికి ప్రధాన కారణమైన కార్బన్ ఆక్సైడ్ సాంద్రత తగ్గించాలన్నా, నేలలో కార్బన్ శాతం పెరగాలన్న వ్యవసాయ వ్యర్థాలను తిరిగి నేలకు చేర్చడం ఉత్తమైన పద్ధతని అధికారులు, పరిశోధకులు చెబుతున్నారు.





### వ్యవసాయ అధికారి వివరణ కోరగా...

రైతులు వరికొయ్యలు కాకూడదు. క్రిష్ణవేణి, వ్యవసాయ అధికారి, మూడుచింతలపల్లి మండలం వరికోతలు ముగిసాక రైతులు పంట సాగుచేసుకునేందుకు వరికొయ్యలను కాల్చకూడదు. వాటిని కాల్చకు గండా కలియదున్నితే పంట దిగుబడి పెరుగుతుంది. అప్పుడు రైతులు పంట దిగుబడి కోసం ఎక్కువ మోతాదులో ఎరువులు ఉపమోగించాల్సిన అవసరం ఉండదు.

# బీఆర్ఎస్ నాయకుని వేధింపుల నుండి రక్షించండి

**రాక్యాల నీరజ్ గౌడ్ తో ప్రాణహాని**

**కులం పేరుతో అసభ్యకరంగా దూషించిన నీరజ్ గౌడ్ పై చర్యలు తీసుకోవాలి**

✍ జయభేరి, డిసెంబర్ 27 :





బాధితుడు కొత్త బాబు

మేడ్చల్ జిల్లా ముడుచింతలపల్లి బిఆర్ఎస్ నాయకుడు ర్యాకల నీరజ్ గౌడ్ తనను బిఆర్ఎస్ పార్టీలో చేరాలని వత్తిడి చేస్తూ గత కొద్ది నెలలుగా వేధిస్తున్నాడని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త బాబు ఆవేదన వ్యక్తం చేశారు. నీరజ్ తో తనకు ప్రాణహాని పొంచి ఉందని వాపోయారు. ఈ మేరకు శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ సమీపంలో బాధితుడు మీడియాతో మాట్లాడుతూ తన గోడును వెల్లబోసుకున్నాడు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరుడు, మూడుచింతలపల్లి బిఆర్ఎస్ నాయకుడు ర్యాకల నీరజ్ గౌడ్ వేధింపులు ఎక్కువయ్యాయని వాపోయారు. ఇటీవల తన హోటల్ సరుకుల నిమిత్తం నగరానికి వెళ్ళానని, తాను లేని సమయంలో హోటల్ కి వచ్చి అక్కడ పని చేస్తున్న పనివారిపై బెదిరింపులకు పాల్పడ్డాడని తెలిపారు. హోటల్ పనివారిని అసభ్యకరంగా దూషించి రౌడీలా ప్రవర్తించి హోటల్ షెటర్ను మూసివేసి భయభ్రాంతులకు గురిచేశారని పేర్కొన్నారు. అంతే కాకుండా మూడుచింతలపల్లి మండలానికి చెందిన సుమారు 400 మంది ఉన్న పొలిటికల్ వాట్సాప్ గ్రూప్లో కులం పేరుతో దూశిస్తూ తనను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై శామీర్ పేట్ పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. గత నెల నవంబర్ 17న ఫిర్యాదు చేసినా ఇంతవరకు కనీసం కేసు నమోదు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరుడనా లేక మాలాంటి వారి ఫిర్యాదులు పట్టించుకోరా అంటూ వాపోయారు. కులం పేరుతో తనను దూశించిన బిఆర్ఎస్ నాయకుడు ర్యాకల నీరజ్ పైన వెంటనే కేసు నమోదు చేసి, తనకు న్యాయం చేయాలని కోరారు.

## తప్పించిందెవరు..?

పోలీసులు మాత్రం.. డ్రైవింగ్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని వైద్యపరీక్షల నిమిత్తం ట్రాఫిక్ పోలీసులకు అప్పగించినట్టు చెప్పారు. కానీ, ప్రమాద సమయంలో కారు ఆగగానే అందులోనుంచి ఒకరు పరారయ్యారని చెప్పారు. మరోయువకుడిని పట్టుకున్నారు. అతడిని పరీక్షించి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేసి.. మద్యం తాగలేదని గుర్తించారు. అయితే, మాజీ ఎమ్మెల్యే ఆదేశంతో తన కుమారుడి ఇంట్లో పనిచేసే డ్రైవర్ తానే కారును డ్రైవ్ చేసినట్లుగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి లొంగిపోయాడని పోలీసులు తెలిపారు. అసలు నిందితుణ్ని తప్పించడం కోసం డ్రైవర్ ను లొంగిలో పోయేలా చేశారా అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. డిసెంబరు 23న అర్ధరాత్రి దాటాక 2.45 గంటల సమయంలో అత్యంత వేగంతో ఓ బీఎండబ్ల్యూ కారు (TS 13 ET 0777) ప్రజా భవన్ ఎదుట ట్రాఫిక్ నియంత్రణ కోసం అడ్డుగా ఉంచిన బారికేడ్లను ఢీకొట్టి ముందుకు వెళ్లింది. ఈ ఘటనలో బారికేడ్లు పూర్తిగా ధ్వంసం కాగా, వాహన వేగానికి కారు ముందు భాగం బాగా దెబ్బతిన్నది.ఆ కేసులోనూ ఛార్జ్షీట్ కూడా వేశామన్నారు వెస్ట్జోన్ డీసీపీ విజయ్కుమార్. చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజాభవన్ దగ్గర జరిగిన యాక్సిడెంట్ కేసును తప్పుదోవ పట్టించడంలో ఎవరి పాత్ర ఏంటి? అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు పోలీసులు..

# ప్రతిష్టాత్మక ప్రజా పాలన కార్యక్రమంకు అన్ని ఏర్పాట్లు

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం పై పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కమీషనర్ ఇస్లావత్ నమ్య, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులకు 6 గ్యారంటీ పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు వార్డులో ప్రత్యేక కౌంటర్లకు ఏర్పాటు చేశామని అక్కడ తమ విన్న పాలను అందించాలను తెలిపారు. ఇప్పటికే అందుకు సంబందించిన షెడ్యూల్డ్ సమాచారాన్ని ప్రజలకు తెలియజేసామన్నారు. నగర పరిధిలో ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు జరుగు ప్రతిష్టాత్మక ప్రజా పాలన కార్యక్రమంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా సమర్ధవంతంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారునికి రూపాయి





ఖర్చు కాకుండా చర్యలు తీసుకుంటున్నామని ప్రతి రోజు రెండు షిఫ్టులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ. మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతి వార్డులో అవసరమైన మేర ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని డివిజన్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్కు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ సదావకాశన్ని వినియోగించుకొని తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలతో లబ్దిపొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు, మేనేజర్ జ్యోతి, పోలీస్ అధికారులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఆధ్యాత్మిక చింతనతోనే సామాజిక శాంతి

**ఆలయాల అభివృద్ధికి నావంతు కృషి చేస్తా: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**జయభేరి, కాప్రా :**

ఆధ్యాత్మిక చింతనతోనే ప్రతి విషయంలో సానుకూల దృక్పథం బలపడుతుందని, దీనికి కేంద్రాలైన ఆలయాలను అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మౌలాలి కృష్ణానగర్ లో గల శ్రీరంగగిరి రంగనాథ స్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం ఆయన ఆలయ నిత్య కైంకర్యంలో పాల్గొన్నారు. ఆలయఫౌండర్ చైర్మన్ డా. ధనుంజయ ఆత్మీయ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యేగా తొలిసారి ఎన్నికైన లక్ష్మారెడ్డి ఆలయ సందర్శనకు వచ్చారు. ఈ సందర్భంగా డా. ధనుంజయ ఆలయ కమిటీ తరపున చేసిన సన్మానానికి స్పందిస్తూ శ్రీ రంగగిరిపై వెలసిన ఈ ఆలయంతో తమ కుటుంబానికి ఎంతో అవినాభావ సంబంధం వుందని తెలిపారు. తన సోదరుడు శ్రీ బండారి రాజిరెడ్డి చొరవ వల్లనే ఈ ఆలయానికి సంబంధించి ధనుంజయ ఆలోచన సాకారమైందని, తన నియోజకవర్గపరిధిలోని ఈ ఆలయాన్ని ఓ ప్రఖ్యాత ఆధ్యాత్మిక కేంద్రంగా రూపొందించేందుకు ఎలాంటి సహకారాన్నైనా అందిస్తామని హామీ ఇచ్చారు. ఆధ్యాత్మిక చైతన్యంతోనే సమాజంలో శాంతిసామరస్యాలు వెల్లివిరుస్తాయని అన్నారు. అందుకే ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించి, ఆ హోదాలో తొలిసారి ఆలయాన్ని సందర్శించిన లక్ష్మారెడ్డి ని ఆలయ సంప్రదాయ మర్యాదలతో స్వాగతించి, పండితులు వేదోక్త ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రముఖులు ఎందరో పాల్గొన్నారు. ఆలయంలో మంటపం విస్తరణ, శాశ్వత గోశాల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన లక్ష్మారెడ్డికి డా. ధనుంజయ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్లు ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి,చేతన మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,BRS నాయకుడు జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



---

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారికి ఘనంగా సన్మానం

**జయభేరి, ఉప్పల్ :**

నూతనంగా ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికైన బండారి లక్ష్మారెడ్డిని హెచ్ఎంటి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమము కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు హెచ్ఎంటి నగర్ లో నెలకొన్న కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ప్రధానంగా హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు తొందర్లోనే చేపడుతామని చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని చెరువులో గుర్రపు డెక్క రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే హెచ్ఎంటి



నగర్ పెద్ద చెరువు పై నిర్మించిన కొత్త STP ని తొందరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. సుమారు 50 వేల మెజారిటీతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. నాచారం డివిజన్లో నెలకొన్న ప్రతి పరిష్కరించడానికి శక్తివంచను లేకుండా కృషి చేస్తానని తనకున్న పరిచయాలతో ప్రభుత్వంలో పని చేయించగలనని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి VD కోటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ రావు బాబురావు సతీష్ యాదగిరి రెడ్డి బుచ్చయ్య పాండురంగారావు రం కోటేశ్వర రావు కిషన్ తదితరులు పాల్గొన్నారు.



---

## ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పాలన సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు వివిధ విభాగాల సంబంధించిన అధికారులతో మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రజా పాలన సంబంధించిన విధివిధానాల గురించి చర్చించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన లబ్ధిదారులకు 6 గ్యారంటీ పథకాల ద్వారా





లబ్ది పొందేందుకు డివిజన్లో ప్రత్యేక కౌంటర్లకు ఏర్పాటు చేశామని అక్కడ తమ విన్నపాలను అందించాలను తెలిపారు. నగర పరిధిలో ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6వ తేదీ వరకు జరుగు ప్రతిష్టాత్మక ప్రజా పాలన కార్యక్రమంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా సమర్ధవంతంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారునికి ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణ. మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు.

---

## గ్రామాల్లో గ్రామసభ నిర్వహిస్తాం.. వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి

**జయభేరి, డిసెంబర్ 26 :**

మూడు చింతలపల్లి మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన ఆరు గ్యారెంటీ ల దరఖాస్తులను ఈనెల 28 నుండి ప్రతి ఊరిలో గ్రామసభ నిర్వహించి. ఆరు గ్యారెంటీ లకు సంబంధించిన



దరఖాస్తుల సేకరణ ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని వారు కోరారు ఈ సేకరణ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1 వరకు తిరిగి మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 5 వరకు దరఖాస్తుల సేకరణ జరుగుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి , నాయకులు వంగ లక్ష్మారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు కటికల వైద్యనాథ్,యూత్ అధ్యక్షుడు నవీన్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

---

## కమలం పక్కా ప్లాన్

వేరే చోటుకి మార్చే అవకాశం ఉందని పార్టీలోనే చర్చ జరుగుతోంది. కరీంనగర్ ఎంపీ స్థానానికి గుజ్జుల రామకృష్ణా రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారట. ఇది బండి సంజయ్ వర్గానికి మింగుడు పడటం లేదట. ఇక ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరావు స్థానానికి పలువురు ఎసరు పెడుతున్నారట. అక్కడ రమేశ్ రాథోడ్, రాథోడ్ బాపూరావులు టికెట్ కోసం లాబీయింగ్ మొదలెట్టేశారట. వరంగల్ నుంచి ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను పోటీ చేయించనున్నారనే ప్రచారం సాగుతోంది. భువనగిరి నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్యకే తిరిగి టికెట్ దక్కనుందనే ప్రచారం పార్టీలో ఉన్నా, ఇదే సీటుపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్ రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి కన్నేశారట. మహబూబ్నగర్ నుంచి డీకే అరుణ, జితేందర్ రెడ్డి, తల్లోజు ఆచారి రేసులో ఉన్నారు. మెదక్ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావుతో పాటు ఈటెల రాజేందర్ కూడా సై అంటున్నారు. హైదరాబాద్ నుంచి భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కన్వీనర్ భగవంతరావు పోటీకి సిద్ధంగా ఉన్నారట. ఇక నిజామాబాద్ నుంచి ధర్మపురి అర్వింద్, సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి పేర్లు పరిశీలనలో ఉన్నాయి.సమీకరణాలు, బలాబలాలు లెక్కలు వేసుకుని పక్కాగా అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో ఉందట పార్టీ అధిష్టానం.

---



## మౌలిక సదుపాయాల కల్పన కు పెద్దపీట

**మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ అయోధ్య కాలనీ యందు నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజి పనులను మేయర్ జక్క వెంకట్ రెడ్డి పరిశీలించారు. సీసీ రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్ లకు సూచించారు. నగర ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నామని దశల వారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో AE బిక్షపతి, కాలనీ వాసులు రమణ రెడ్డి, కైసర్,అనిల్, హరి, వెంకటయ్య, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---



## గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, కాప్రా :**

తను చదువుకున్న స్కూల్ (అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్స్ (AECS) లో జరిగిన గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల పూర్వ విద్యార్థి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో NFC చీఫ్ Dr. కోమల్ కపూర్,ECIL కంపెనీ చీఫ్,స్కూల్ యాజమాన్యం, టీచర్స్, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## ప్రజాపాలనపై అధికారుల అవగాహన కార్యక్రమం

**జయభేరి, డిసెంబర్ 27 :**

ఈ నెల 28 నుండి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంపై మేడ్చల్ జిల్లా శామిర్ పేట్, మూఢుచింతల పల్లి మండలాల్లో అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో శామిర్ పేట్ డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్న, ఎంపిపి ఎల్లుబాయి బాబు, జడ్పీటిసి అనిత, వైస్ ఎంపిపి సుజాత, ఎంపిఓ మంగతాయారు, సర్పంచ్ లు, కార్యదర్శులు పాల్గొన్నారు.





**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం సమీపంలో ఓం శ్రీ గురు ధర్మ శాస్త్ర సేవా సమితి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ 18 పడులతో కలశ పూజ & మహాపడి పూజ మహోత్సవం లో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు పాశం శశిరేఖ బుచ్చియాదవ్, ఏంపల్ల అనంత రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు బుచ్చి యాదవ్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.**

**జయభేరి, మేడిపల్లి**




# యానిమల్ భామకు బంపర్ ఆఫర్

'యానిమల్' సినిమాతో రాత్రికి రాత్రి స్టార్ హీరోయిన్ అయిపోయింది త్రిప్తి డిమ్రి. ప్రస్తుతం ఆమెకు హిందీతోపాటు తెలుగు, తమిళ భాషల్లోనూ అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఓ అద్భుతమైన అవకాశం ఈ ముద్దుగుమ్మని వరించినట్టు బాలీవుడ్ సమాచారం. బాలీవుడ్‌లో 'ఆషికీ' ఫ్రాంచైజీని ఇష్టపడని వాళ్లు ఉండరు. త్వరలో 'ఆషికీ 3' రానున్నదని టాక్. అందులో కథానాయికగా త్రిప్తి డిమ్రి ఖరారైనట్టు విశ్వసనీయ సమాచారం. ఇందులో భావోద్వేగాలతో కూడిన అద్భుతమైన పాత్ర త్రిప్తిని వరించిందట. ఆమె కూడా ఓకే చెప్పినట్టు తెలుస్తున్నది. కార్తీక్ ఆర్యన్ ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తున్నట్టు సమాచారం. ఇవిగాక తెలుగులో తారక్, రవితేజల సరసన కూడా త్రిప్తి నటించనున్నది తెలిసింది.





# ఎన్టీఆర్ దేవరలో
## బంపర్ ఆఫర్ కొట్టేసిన కన్నడ భామ.!

టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంతో శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తొలిభాగం 2024 ఏప్రిల్ 5న విడుదల కానుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి తారక్ లుక్‌తో పాటు, సైఫ్ అలీఖాన్, జాన్వీకపూర్ లుక్‌లను రిలీజ్ చేయగా.. ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. తెలుగు సీరియల్ 'గుప్పెడంత మనసు తో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన కన్నడ భామ జ్యోతి రాయ్ 'దేవర' సినిమాలో ఓ కీలక పాత్ర కోసం ఎంపికైనట్లు తెలుస్తుంది. అయితే ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు కానీ.. రీసెంట్‌గా జ్యోతిరాయ్ సోషల్ మీడియాలో నెటిజన్లతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని వెల్లడించింది. మరోవైపు.. దేవర టీజర్‌ను డిసెంబర్ 22న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. డిసెంబర్ 22న రెండు పాన్ ఇండియా సినిమాలు సలార్, డంకీ విడుదల అవుతున్న విషయం తెలిసిందే. అదేరోజున ఈ సినిమాలతో దేవర టీజర్‌ను థియేటర్స్‌లో విడుదల చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రం దేవరకి సాలిడ్ రీచ్ దొరికేసినట్లే. ఓవర్సీస్‌లో డంకీ సినిమాకి, ఇండియాలో సలార్ సినిమాకి సాలిడ్ బజ్ ఉంది కాబట్టి ఈ సినిమాలకి పాటు దేవర టీజర్ అటాచ్ చేస్తే బాగుంటుంది అని మేకర్స్ అలోచిస్తున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# వినసొంపుగా కనసొంపుగా ఓ మై బేబీ..

సంక్రాంతి మహేశ్‌కి లక్కీయస్ట్ పండగ. ఒక్కడు, బిజినెస్‌మ్యాన్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లెచెట్టు, సరిలేరు నీకెవ్వరూ.. ఈ విజయాలన్నీ సంక్రాంతి రిలీజులే. ఇప్పుడు 'గుంటూరుకారం' రాబోతున్నది. సెంటిమెంట్ పరంగా ఇదీ హిట్టేనని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. కాస్త ఆలస్యమైనా శ్రద్ధగా సినిమాను చెక్కుతున్నాడు దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. మహేశ్, త్రివిక్రమ్ కలయికలో వచ్చిన అతడు, ఖలేజా సినిమాలు విమర్శకుల ప్రశంసలందుకున్నాయి. ఈ సినిమా వాణిజ్యపరంగా కూడా ఘన విజయం సాధించాలనే కసితో త్రివిక్రమ్ పనిచేస్తున్నారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ను నిర్మాతలు నెల క్రితమే మొదలుపెట్టారు. ఇప్పటికే విడుదలైన తొలిపాట అభిమానులకు తెగ నచ్చేసింది. ఈ నెల 13న మేకర్స్ రెండో పాటను విడుదల చేయనున్నారు. తమన్ సంగీత సారథ్యంలో 'ఓ మై బేబీ..' అంటూసాగే ఈ పాట ఫ్యాన్స్‌కు వినసొంపుగా, కనసొంపుగా ఉంటుందని టాక్. ఈ పాటకు చెందిన ప్రోమోను ఈ నెల 11న సాయంత్రం 4.30 నిమిషాలకు విడుదల చేయనున్నట్టు తెలియజేస్తూ, ఈ పాటకు సంబంధించిన స్టిల్‌ని కూడా మేకర్స్ విడుదల చేశారు. మహేశ్‌ని ముద్దుల్లో ముంచెత్తుతున్న శ్రీలీలను ఈ స్టిల్‌లో చూడొచ్చు. పేరుకు తగ్గట్టే మాస్ మెచ్చే విధంగా 'గుంటూరుకారం' ఉండనుందని టాక్. మరి ఈ సినిమా చేసే పండగ హంగామా ఏ స్థాయిలో ఉంటుందో చూడాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.



# తమిళ నటుడు డీఎండీకే అధినేత విజయకాంత్ కన్నుమూత

తమిళ నటుడు, డీఎండీకే అధినేత కెప్టెన్ విజయకాంత్ కన్నుమూశారు. శ్వాస సంబంధిత సమస్యతో చెన్నైలోని మియోట్ దవాఖానలో చేరారు. పరీక్షల్లో ఆయనకు కొవిడ్ నిర్ధారణ అయింది. ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుండటంతో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించినప్పటికీ లాభం లేకుండా పోయింది. పరిస్థితి విషమించడంతో విజయకాంత్ తుదిశ్వాస విడిచారు. ఈ మేరకు తమిళనాడు ఆరోగ్య శాఖ కార్యదర్శి ప్రకటించారు.



# 'ఈగల్'లో వినోదానికి లోటుండదు

'ఈగల్' వాణిజ్య అంశాలతో కూడిన విభిన్నమైన సినిమా. వినోదం కావాల్సినంత ఉంటుంది. అందరికీ నచ్చే సినిమా ఇది' అని అగ్రహీరో రవితేజ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన చిత్రం 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. టీజీ విశ్వప్రసాద్ నిర్మాత. జనవరి 13న సినిమా విడుదల కానుంది. దావ్‌జాంద్ స్వరాలందించిన సినిమాలోని 'గల్లంతే..' అని సాగే రెండో పాటను ఈ రోజు చిత్రబృందం విడుదల చేసిన సందర్భంగా రవితేజ మాట్లాడారు. కృష్ణకాంత్ సాహిత్యం అందించిన ఈ పాటను కపిల్ కపిలన్, లిన్ కలిసి ఆలపించారు. ఈ పాట సినిమాకు హైలైట్‌గా నిలుస్తుందని, చదువుకునే రోజుల్లో రవితేజ అభిమానినైన తాను ఆయన సినిమాకు మ్యూజిక్ అందించడం ఆనందంగా ఉందని దావ్‌జాంద్ అన్నారు. రవితేజతో కలిసి నటించడం పట్ల కథానాయిక కావ్యా థాపర్ ఆనందం వెలిబుచ్చింది. ఇంకా ఈ వేడుకలో చిత్రబృందం అంతా పాల్గొన్నారు. హనుమంతుని నేపథ్యంలో దర్శకుడు ప్రశాంత్‌వర్మ తెరకెక్కించిన ఫాంటసీ థ్రిల్లర్ 'హనుమాన్' చిత్రంలో ఓ వానరం పాత్ర ఉంది. సినిమాలో దానిపేరు కోటి. సినిమా ఆద్యంతం ఉండే ఈ వానరం పాత్ర ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని అగ్రహీరో రవితేజతో ఆ వానరానికి డబ్బింగ్ చెప్పించారు దర్శకుడు ప్రశాంత్‌వర్మ. వానరాలంటే చంచలమైన స్వభావానికీ, చమత్కారాలకూ ప్రసిద్ధి. అలాంటి వానరానికి రవితేజ మార్క్ హ్యూమర్, ఎనర్జీ, వాయిస్ తోడవ్వడం ఈ సినిమాకు హైలైట్ కానుందని దర్శకుడు చెబుతున్నారు. జనవరి 12న ఈ చిత్రం విడుదల కానుంది.




Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com